

# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

వసంతాల తెలుగుదేశం


Voice of the leader

ఛీ మీరు పాలకులా? బిడ్డ చనిపోయి రూ.5లక్షలు వస్తే సగం ఇమ్మటారా? పుట్టేడు దు:ఖంలో ఉన్నవారిని లంచం అడగటం దేనికి సంకేతం?



వాతావరణం

31° ⌄24°- 32°

గాలిలో తేమ 86%

పొడిగానే ఉంటుంది

| గురు | శుక్ర | శని |
|---|---|---|
| 32° | 34° | 31° |

FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH



# నువ్వే కావాలన్నా!

## చంద్రబాబుతోనే భరోసా

"చంద్రబాబు చేతిలో వున్న పసిపాపను చూసారా! బాబు చేతిలో వున్నది కేవలం చిన్న పాప కాదు. బుడి బుడి అడుగులు వేసే వయస్సులో వున్న ఆంధ్రప్రదేశ్ భవిష్యత్. భావితరాల ఉజ్వల భవిత. ఆ భవితకు భరోసా ఇవ్వటం చంద్రబాబుకే సాధ్యం.

రాష్ట్ర ప్రజానీకంలో పునరాలోచన మొదలైంది. రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొని వున్న పరిస్థితులు అభివృద్ధి కాముకులందరిని కలచి వేస్తున్నాయి. రాష్ట్ర అభివృద్ధితో పాటు తమ బిడ్డల బంగారు భవిష్యత్ సైతం అంధకారంలోకి వెళ్లిందన్న ఆవేదన ప్రతి ఒక్కరి మదిలో మెదలాడుతున్నది. సంక్షేమం పేరుతో తామెంత సంక్షోభంలో కూరుకుపోతున్నామో గ్రహించిన ప్రజానీకం దిద్దుబాట పట్టింది. ప్రపంచ దేశాలలో దార్శనికునిగా గుర్తింపు పొందిన చంద్రబాబు నాయుడు విలువ, నాయకత్వ ఆవశ్యకతలపై చర్చ జరుగుతున్నది. రాష్ట్రానికి ప్రస్తుత పరిస్థితుల్లో చంద్రబాబు అవసరం ఎంతైనా ఉన్నదన్న భావన రాజకీయాలకు అతీతంగా అధికశాతం మందిలో వ్యక్తం అవుతున్నది. చంద్రబాబు పర్యటనలలో జనం పోటెత్తుతున్నారు. 1983వ సంవత్సరంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నాడు ఎన్టీఆర్‌కు లభించిన ప్రజాదరణకు మించిన రీతిలో చంద్రబాబుకు జనం బ్రహ్మరథం పడుతున్నారు. ఎవరికీ వారే స్వచ్ఛందంగా తరలి వస్తూ జేజేలు పలుకుతున్నారు. రోజురోజుకూ ప్రజలలో పెరుగుతున్న స్పందన టిడిపి వర్గాలను సైతం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఉమ్మడి కర్నూలు, గుంటూరు, పశ్చిమ గోదావరి జిల్లాలలో చంద్రబాబు జరిపిన పర్యటనలకు లభించిన అద్భుత స్పందన పార్టీ పట్ల పెరుగుతున్న ఆదరణకు నిదర్శనంగా నిలిచింది. బాపట్లలో అయితే ఒకవంక జోరు వాన కురుస్తున్నప్పటికి, జనం హోరు ఏమాత్రం తగ్గలేదు. పశ్చిమ గోదావరి జిల్లాలో అర్ధరాత్రి దాటాక సైతం చంద్రబాబు కోసం పెద్దసంఖ్యలో జనం నిరీక్షిస్తున్నారు. మరో వైపు చంద్రబాబు ఎడతెరిపి లేకుండా జిల్లాల పర్యటనలు చేస్తున్నారు. నిర్ణీత సమయానికంటే గంటల తరబడి, ఆలస్యంగా పర్యటన సాగుతునప్పటికీ బాబు రాక కోసం వేలాదిమంది మహిళలు, యువకులు ఎదురుతెన్నులు చూడటం రానున్న ఎన్నికలలో పార్టీ సాధించనున్న ఘనవిజయానికి శుభసంకేతంగా భావించవచ్చు. ఇదే ఉత్సాహంతో తెలంగాణలోనూ పున:ప్రాభవాన్ని ప్రోదిచేసేందుకు చంద్రబాబు కృషి చేస్తున్నారు.

LISTEN | WATCH

అభిప్రాయం

ఏపిలో అప్పులు ప్రమాదకర స్థాయికి చేరాయని భావిస్తున్నారా?



| అవును | లేదు | చెప్పలేం |
|---|---|---|
| 91% | 4% | 5% |

రేపటి ప్రశ్న : ప్రభుత్వం ప్రచారం చేసుకుంటున్న విధంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయా?

చైతన్య దీపిక




## హైకోర్టులకు జాగరూకత అవసరం

నేర శిక్షాస్మృతిలో 482వ సెక్షన్ కింద తమకున్న అధికారాలను హైకోర్టును జాగ్రత్తగా వినియోగించాలని. న్యాయ సాధనే లక్ష్యంగా వ్యవహరించాలని సుప్రీంకోర్టు ఉద్బోధించింది. ఏదైనా వివాదానికి సివిల్ కోర్టులో పరిష్కారం దొరికేటట్టు ఉంటే హైకోర్టులు ఆ కేసులో క్రిమినల్ విచారణ చేపట్టకూడదని సూచించింది. ఆర్ నాగేంద్రయాదవ్ అనే వ్యక్తిపై బాబుయాదవ్ అనే ఫిర్యాదుదారుడు పెట్టిన క్రిమినల్ కేసు విచారణ రద్దు చేయడానికి నిరాకరిస్తూ తెలంగాణ హైకోర్టు జారీ చేసిన ఉత్తర్వులను సుప్రీంకోర్టు ధర్మాసనం కొట్టివేసింది. ఈ కేసుపై ఒక సివిల్ కోర్టులో విచారణ జరుగుతున్నట్టు తమ దృష్టికి వచ్చిందని సర్వోన్నత న్యాయస్థానం తెలిపింది. అలాంటప్పుడు అదే కేసులో క్రిమినల్ ప్రాసిక్యూషన్ జరగడం సముచితంగా కాదని స్పష్టం చేసింది.

కొత్త సొబగులతో చైతన్యరథం

తెలుగులో తొలి మల్టీమీడియా ఈ-పత్రికగా చైతన్యరథం ఇప్పటి నుంచి మిమ్మల్ని ఆకట్టుకోబోతోంది. తెలుగుదేశం పార్టీ భావజాలాన్ని ప్రతి ఇంటికి చేర్చడంతో పాటు, వర్తమాన అంశాలను ఆసక్తికరంగా మీ ముందుకు తీసుకురావటానికి చైతన్యరథం అధునాతన సాంకేతిక సొబగులతో రూపుదిద్దుకుంది. కొత్త రూపురేఖలపై మీ సలహాలను, అభిప్రాయాలను info@chaitanyaratham.org కి పంపండి.

LISTEN MORE


దక్షిణకోస్తా పేజీ 5



జగన్ పాలనలో ఎవరూ సంతోషంగా లేరు

రాయలసీమ పేజీ 6



చెరువులకు గండ్లు కొట్టడం శోచనీయం : బీటెక్ రవి

ప్రజావాణి పేజీ 9



జగన్ ప్రణాళికతోనే మాచర్ల దాడులు: బొండా ఉమ

ప్రత్యేకం పేజీ 14



ప్రగతి రథచక్రాలకు జగన్ అవరోధం: వర్ల రామయ్య

చైతన్యరథం

https://www.telugudesam.org/

రాష్ట్రంలో కల్లుగీత కార్మికులను ప్రభుత్వం చిన్నచూపు చూస్తోంది. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు పాలనలో చిరస్థాయిగా ఉండేలా పథకాలు ప్రవేశ పెట్టారు.

– కొండ్రు మురళీమోహన్, మాజీ మంత్రి



ఆలోచించుకోండి

ఖబడ్దార్

## రాష్ట్రంలో వైసిపి అరాచకాలు సాగనివ్వం

రాష్ట్రంలో వైసిపి చేస్తున్న అరాచకాలను సాగనివ్వమని, చరమగీతం పాడేందుకు ప్రజలు ముందుకు రావాలని నందిగాం టీడిపి మండల శాఖ అధ్యక్షుడు, రాష్ట్ర, జిల్లా బీసీ ప్రధాన కార్యదర్శులు పినకాన అజయ్ కుమార్, మళ్ల బాలకృష్ణ, పోలాకి చంద్రశేఖరరావు పేర్కొన్నారు. నందిగాం మండలం మర్లపాడులో యూత్ అధ్యక్షుడు తూలుగు మహేష్ ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి నిర్వహించారు.

విజ్ఞప్తి

## వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలి

పాతపట్నం మండలంలోని తామర పంచాయతీలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కలమట సాగర్ ఇదేం ఖర్మ మన రాష్ట్రానికిలో పాల్గొన్నారు. తామర పెద్ద వీధి లో ప్రతి ఇంటికివెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను, అసమర్థతను ప్రజలకు వివరించారు. నిత్యావసరాల ధరలు పెరుగుతున్నా, కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయడంలో వైసిపి ప్రభుత్వం విఫలమైందన్నారు. వచ్చేఎన్నికల్లో టిడిపిని గెలిపించాలని కోరారు.

దారుణం

## అర్హులకు సంక్షేమ పథకాల తొలగింపు తగదు

అర్హుల రేషన్ కార్డులు, సామాజిక పింఛన్లు తొలగింపు తగదని నెల్లిమర్ల నియోజకవర్గ టీడిపి ఇన్చార్జి పతివాడ నారాయణ స్వామి నాయుడు అన్నారు. నెల్లిమర్ల మండలం సారిపల్లిలో మంగళవారం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సమస్యలు తెలుసుకున్నారు. వైసిపి ప్రభుత్వం అర్హుల సామాజిక పింఛన్లు, రేషన్ కార్డులు తొలగిస్తుందని, యువత నిరుద్యోగులు అవుతున్నారన్నారు.



# ఉద్యోగాల భర్తీలో మడమ తిప్పిన జగన్

– ప్రస్తుత నోటిఫికేషన్‌లో నిరుద్యోగల ఆశలపై నీళ్లు

– టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు ఎం.వి. ప్రణవ్ గోపాల్

అధికారంలోకి రాగానే 2.30 లక్షల ఉద్యోగాల భర్తీ, ఏటా 6,500 పోలీసు ఉద్యోగాల భర్తీ అన్న జగన్, మాట తప్పి మడమ తిప్పాడని టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు ఎం.వి.ప్రణవ్ గోపాల్ విమర్శించారు. యువతను నిలువునా మోసం చేసినట్టు ఆరోపించారు. ఏటా 6500 పోలీసు ఉద్యోగాలు భర్తీ చేస్తానని జగన్ ఇచ్చిన హామీ మేరకు ఏటా 6500 ఉద్యోగాల చొప్పున మూడేళ్లలోనే 19,500 ఉద్యోగాలు భర్తీ చేయాల్సి ఉందని, కానీ మూడున్నరేళ్ల తర్వాత కేవలం 6,511 ఉద్యోగాలకు మాత్రమే నోటిఫికేషన్ ఇచ్చి నిరుద్యోగుల ఆశలపై నీళ్లు చల్లారన్నారు. మూడున్నరేళ్ల నుంచి ప్రభుత్వ ఉద్యోగాలకు ఎలాంటి నోటిఫికేషన్లు లేకపోవటంతో ప్రస్తుతం విడుదల చేసిన నోటిఫికేషన్‌కి లక్షలాది మంది దరఖాస్తు చేసుకునే అవకాశం కోల్పోతున్నారన్నారు. జులై 2- 1993 తర్వాత పుట్టి ఉండాలన్న నిబంధనతో ఒక్క రోజు, వారం, నెల రోజుల వ్యవధిలోనే లక్షలాదిమంది అభ్యర్థులు అర్హత సాధించలేకున్నారన్నారు. అభ్యర్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని వయోపరిమితి 5ఏళ్లకు పెంచాలని ప్రణవ్ గోపాల్ డిమాండ్ చేశారు.

# హామీలన్నీ నెరవేర్చానని జగన్ అబద్ధం చెబుతున్నారు: ఈశ్వరి

గిరిజనులకు 45 ఏళ్లకే పింఛన్ ఇస్తామని ఎన్నికల ముందు జగన్ ఇచ్చిన హామీ ఏమైందని పాడేరు అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి ప్రశ్నించారు. మండలంలోని చింతలపూడి పంచాయతీలో పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు జి.సత్యనారాయణ, తోట దొరబాబు ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి నిర్వహించారు. పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. ఇచ్చిన హామీలన్నీ నెలవేర్చానని చెబుతూ సీఎం జగన్ ప్రజలను మోసగిస్తున్నారన్నారు.

ఇలాగైతే ఎలా?

## ఒక్క ఇల్లయినా కట్టించారా?

గిరిజన ప్రాంతంలో పేదలకు ఒక్క ఇల్లయినా కట్టించారా అని గిడ్డి ఈశ్వరి ప్రశ్నించారు. అమలు సాధ్యంకాని హామీలతో ప్రజలను మోసగించిన జగన్, త్వరలోనే తగిన మూల్యం చెల్లించే రోజులు దగ్గరపడ్డాయన్నారు.



LISTEN

నెల్లిమెర్ల మండలం, సారిపల్లిలో జరగిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొన్న టీడిపి ఇన్‌చార్జి పతివాడ నారాయణస్వామి నాయుడు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను వివరించారు.



## సంక్షేమం పేరు చెప్పి దోచుకుంటున్న వైసిపి ప్రభుత్వం

సంక్షేమ కార్యక్రమాల పేరు చెప్పి రాష్ట్ర ప్రభుత్వం ప్రజానీకాన్ని దోచుకుంటోందని శృంగవరపుకోట మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ఆరోపించారు. శృంగవరపుకోట మండలం, ఎస్ కోట సీతారాంపురం గ్రామంలో మండల టీడిపి అధ్యక్షుడు జిఎస్ఎస్ నాయుడు ఆధ్వర్యంలో మంగళవారం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గ్రామంలో స్థానిక టీడిపి నాయకులు, కార్యకర్తలతో కలసి భారీ ర్యాలీ చేపట్టారు. అనంతరం గడపగడపకు వెళ్లి ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండగడుతూ, కరపత్రాలను పంపిణీ చేశారు. రాష్ట్రంలో వైసిపి పాలనలో పేద, మధ్యతరగతి, సామాన్య కుటుంబాలకు చెందిన ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆమె అన్నారు. సంక్షేమం పేరు చెప్పి రాష్ట్రాన్ని అధోగతి పాల్జేశారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. 2024 ఎన్నికల్లో వైసిపికి ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమని, టీడీపీ అధికారంలోకి వస్తుందని, చంద్రబాబు సీఎం అవుతారన్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

రాష్ట్రం అన్ని రంగాల్లో వెనుకబడింది. పెరిగిన ధరలతో సామాన్యుడు జీవించలేని పరిస్థితి. ప్రభుత్వానికి ఇవేమి పట్టడం లేదు. ఇదేమిటి అని ప్రశ్నిస్తే దాడులు, కేసులు.
-బూరుగుపల్లి శేషారావు, మాజీ ఎమ్మెల్యే



# టిడిపికి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకే వైసిపి దాడులు

-ఎస్‌పి రవిప్రకాష్‌కు వినతి పత్రం
-టిడిపి జిల్లా అధ్యక్షురాలు సీతారామలక్ష్మి

తెలుగుదేశంపార్టీ నాయకులపై దాడులు చేస్తున్న వైసిపి నాయకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని భీమవరం నియోజకవర్గ పార్టీ జిల్లా అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి నాయకులతో కలిసి జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ రవిప్రకాష్‌ను కలసి వినతిపత్రాన్ని అందజేశారు. సీతారామలక్ష్మీ మాట్లాడుతూ పార్టీకి వస్తున్న ఆదరణకు తట్టుకోలేక వైసిపి నాయకులు తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలపై దాడులుచేస్తూ తిరిగి కేసులు పెడుతున్నారు. ఇందుకు మాచర్లలో జరిగిన సంఘటనే ఉదాహరణ అన్నారు.




LISTEN

పి.గన్నవరం మండలం లంకల గన్నవరంలో లంకే చిరంజీవి ఆధ్వర్యంలో జరిగిన ఇదేమి ఖర్మ, రచ్చ బండ కార్యక్రమం జరిగింది. గన్నవరం నియోజకవర్గం కన్వీనర్ రెడ్డి అనంత కుమారి, నామన రాంబాబు, డొక్కా నాథ్‌బాబు తదితరులు.

## సంక్షిప్తం

ఐక్యత

### వైసిపి కిరాతక పాలనకు ప్రజలు స్వస్తి పలకాలి

కిరాతక జగన్ పాలనకు ప్రజలు స్వస్తి పలకాలని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కన్వీనర్ వలవల మల్లికార్జునరావు (బాబ్జి) అన్నారు. చింతపల్లి గ్రామంలో ఇదేం కర్మ రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. వలవల ఇంటింటా తిరిగి ప్రజా సమస్యలను అడిగి తెలుసు కున్నారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన సాగు తుందన్నారు. ప్రతిపక్ష పార్టీల వారిపై దాడులు, హత్యలు పెరిగా యన్నారు. దోచుకునే కార్యక్ర మానికి శ్రీకారం చుట్టారన్నారు.

అసహనం

### అమలాపురంలో ఇదేం ఖర్మ రాష్ట్రానికి స్పందన

అమలాపురం పట్టణంలో పట్టణ అధ్యక్షులు తిక్కరెడ్డి నేతాజీ ఆధ్వ ర్యంలో 8వ వార్డులో జరిగిన ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. అమలాపురం నియోజకవర్గం ఇంచార్జి అయితాబత్తుల ఆనందరావు, జిల్లా అధ్యక్షురాలు రెడ్డి అనంత కుమారి సుబ్రహ్మణ్యం, మెట్ల రమణబాబు పాల్గొన్నారు. పట్టణంలోని ప్రజలతో నేరుగా మాట్లాడి వైసిపి పాలనలో వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని ఇదేం కర్మ మన రాష్ట్రానికి అన్నారు.

ఆదుకుంటాం

### రైతులతో ప్రభుత్వం ఆడుకుంటోంది: వరుపుల రాజా

అహర్నిశలు కష్టపడి వ్యవసాయం చేసే రైతులు అనేక ఇబ్బందుల్లో ఉన్నారని ప్రత్తి పాడు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ వరుపుల రాజా అన్నారు. రాయవరంలో వ్యవసాయ క్షేత్రాలలో ఉన్న ధాన్యం రాశులను రాజా పరిశీలించారు. రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వరి పంట వేయాలంటేనే భయం వేసేలా ఈ ప్రభుత్వ నిర్ణయాలు ఉన్నా యని రాజా వద్ద రైతులు గగ్గోలు పెట్టారు.

# సంక్షేమ హాస్టళ్లలో కనీస మౌలిక వసతులు కల్పించాలి: మహేష్

ఇదేం ఖర్మ సంక్షేమ హాస్టల్‌లో విద్యార్థులకు అంటూ ఏలూరు జిల్లా టిఎన్‌ఎస్‌ఎఫ్ అధ్యక్షులు పెనుబోయిన మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఏలూరు ఫైర్‌స్టేషన్ సెంటర్ వద్ద తెలుగు విద్యార్థి సంక్షేమ హాస్టల్ పోరుబాట జరిగింది. మహేష్ యాదవ్ మాట్లాడుతూ, సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలి. కాస్మోటిక్ చార్జెస్, మెస్ ఛార్జీలు, పెరిగిన ధరలకు తగ్గట్టుగా పెంచాలని, శిథిలా వస్థలో ఉన్న వసతి గృహాల స్థానంలో కొత్తవి నిర్మించాలని, రక్షిత మంచినీటి వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలని, లేనిపక్షంలో కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

## శాంతి ఎక్కడ

### మాచర్ల ఘటన దారుణం

మాచర్లలో టిడిపి నాయకులపై అధికార వైసిపి దాడులను ఖండిస్తూ జిల్లా పార్టీ ఆధ్వర్యంలో కోనసీమ జిల్లా ఎస్‌పీ కార్యాలయంలో వినతిపత్రం అందచేశారు. కార్యక్రమంలో అనంత కుమారి, అయితాబత్తుల ఆనందరావు, మెట్ల రమణ బాబు తదితరులు పాల్గొన్నారు.

ధైర్యం

### ఏలూరులో రచ్చబండకు విశేష స్పందన

ఏలూరు స్థానిక 47వ డివిజన్ రచ్చబండ కార్యక్రమంలో ఏలూరు టిడిపి ఇన్‌ఛార్జ్ బడేటి రాధాకృష్ణయ్య (చంటి) పాల్గొన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న వైసిపి అరాచకాలను స్థానిక ప్రజలకు వివరించారు. రానున్న రోజుల్లో తెలుగుదేశం అధికారంలోకి రావడం కోసం ప్రజలు సహకరించాలన్నారు. అందుకు ఎవరికి ఎటువంటి ఇబ్బంది వచ్చినా నేను ఉన్నా అని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ వందనాల దుర్గాభవాని శ్రీనివాస్, జూంజు మోజెష్, అర్నెపల్లి తిరపతి, పండు, గంగరాజు, డివిజన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



LISTEN

ఏలూరు ఫైర్ స్టేషన్ సెంటర్‌లో హాస్టళ్ల సమస్యలపై నిరసన తెలియజేస్తున్న టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ యాదవ్, సూరం సుధీర్, వర్ధన చౌదరి తదితరులు.

అమరావతి

చైతన్యరథం

https://www.telugudesam.org/

ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం విఫలమైంది. ఆర్‌బికేల వల్ల రైతులకు ఒరిగిందేమీ లేదు. కనీసం గోనె సంచులు కూడా ఇవ్వలేని పరిస్థితిలో ఈ ప్రభుత్వముంది.

– బచ్చుల అర్జునుడు, ఎమ్మెల్సీ



## సంక్షిప్తం

నిరాటంకంగా

### 194వ రోజుకు మంగళగిరిలోని అన్న క్యాంటీన్

మంగళగిరిలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ నిరాటంకంగా కొనసాగుతోంది. అధికార పార్టీ అడ్డంకులకు ఎదురొడ్డి ఇక్కడ ఏర్పాటుచేసిన అన్న క్యాంటీన్ మంగళవారం 194వ రోజుకు చేరుకుంది. రుచిగా, శుచిగా అందిస్తున్న భోజనం చేసేందుకు స్థానిక పేదలు తరలివస్తున్నారు. మంగళవారం కేతినేని వినోద్ కుమార్ చౌదరి సహకారంతో భోజనం అందజేశారు.

నిరసనగా

### బీసీలకు వెన్నుపోటు పొడిచిన జగన్

మూడున్నరేళ్ల జగన్ పాలనలో బీసీలకు దగా, వెన్నుపోటు తప్ప ఏమి మిగల్లేదని మాజీ మంత్రి, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, టీడీపీ బీసీ సాధికార సమితి రాష్ట్ర అధ్యక్షుడు కొల్లు రవీంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గొల్లపూడిలోని బీసీ కార్పొరేషన్ భవనాన్ని సాధికార కమిటీ సభ్యులతో ఆయన ముట్టడించారు. ఈ సందర్భంగా కొల్లు రవీంద్ర మాట్లాడుతూ 142 బీసీ కులాల్లోని రెండున్నర కోట్ల మందిలో ఏ ఒక్కరికీ పైసా ప్రయోజనం చేకూర్చలేదన్నారు.

కలిసికట్టుగా

### కొప్పుకొండలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

వినుకొండ మండలం కొప్పుకొండ గ్రామ పంచాయతీలో సోమవారం 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం జరిగింది. టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షుడు, వినుకొండ మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు పాల్గొన్నారు. వైసిపి పాలనలో రాష్ట్రంలో అరాచకాలు పెరిగాయని, ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని నాయకులు పేర్కొన్నారు. ఇంటింటికీ తిరుగుతూ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

# పేదల సంక్షేమాన్ని గాలికి వదిలి పన్నులతో పట్టిపీడిస్తున్నారు

ఆగ్రహం

పేదల సంక్షేమాన్ని రాష్ట్ర ప్రభుత్వం గాలికొదిలేసి అధిక పన్నులతో పట్టిపీడిస్తోందని టిడిపి నరసరావు పేట నియోజకవర్గ ఇన్‌చార్జి చదలవాడ అరవిందబాబు ఆరోపించారు. నరసరావుపేట నియోజకవర్గంలోని కొండకావూరు, గురవాయపాలెంలో సోమవారం సాయంత్రం 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చదలవాడ మాట్లాడుతూ రాష్ట్రంలో గడిచిన మూడేళ్లుగా సంక్షేమం ఆగిపోయిందని, పేదల సంక్షేమాన్ని రాష్ట్ర ప్రభుత్వం గాలికొదిలేసిందని మండిపడ్డారు. గడిచిన మూడేళ్లుగా రాష్ట్రంలోని రైతులకు రాయితీపై వ్యవసాయ పరికరాలు, యంత్రాలు అందించలేదన్నారు. ముస్లింలకు రంజాన్ తోఫా, క్రైస్తవులకు క్రిస్మస్, హిందువులకు సంక్రాంతి కానుకలు నిలిపివేసి పండుగలను కూడా జరుపుకోని వ్వడం లేదన్నారు. రైతులకు పంట పొలాల్లో అనుకోకుండా ప్రమాదం జరిగితే ఆ కుటుం బానికి భరోసాగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.7 లక్షల ఆర్థిక సహాయం నిలిపివేసిందంటూ ఆవేదన వ్యక్తం చేశారు. మూడేళ్లగా రాష్ట్ర ప్రభుత్వం ఏడుసార్లు విద్యుత్ బిల్లులు పెంచి పేదల నడ్డి విరిచిందని మండిపడ్డారు.

ప్రచారం

### ఇంటింటికీ తిరిగి ప్రచారం

నిత్యావసర సరుకుల ధరలు, గ్యాస్, డీజిల్, పెట్రోలు ధరలను నిత్యం పెంచుతూ చదలవాడ ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక చర్యలను ఆయా గ్రామాల్లో ఇంటింటికీ తిరిగి వివరించారు.



LISTEN

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సహకారంతో మంగళగిరిలో కుట్టు మిషన్‌లో శిక్షణ పొందిన ఐదో బ్యాచ్‌కు మంగళవారం సర్టిఫికెట్లు, కుట్టుమిషన్లు అందించిన దృశ్యం



LISTEN

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికిలో భాగంగా తిరువూరు నియోజకవర్గంలోని ఏ.కొండూరు గ్రామంలో పర్యటిస్తున్న టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి శావల దేవదత్ తదితర నేతలు

ఫైర్

### మైలవరం ఎమ్మెల్యే కృష్ణప్రసాద్‌కు ప్రజలే బుద్ధి చెబుతారు

అవినీతిపరుడైన కొండపల్లి మున్సిపల్ కమిషనర్‌ను అడ్డుపెట్టుకుని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ కోట్ల రూపాయలు గడిస్తున్నారని మాజీ మంత్రి, టీడిపి నేత దేవినేని ఉమా ఆరోపించారు. ఎన్టీటీపీఎస్ బూడిద కోసం ఎమ్మెల్యే కృష్ణప్రసాద్, మంత్రి జోగి రమేశ్ రెండు వర్గాలుగా విడిపోయి రోడ్డున పడి కొట్టుకుంటున్నారన్నారు. స్థానిక తన కార్యాలయంలో మంగళవారం దేవినేని ఉమా విలేకరులతో మాట్లాడారు. ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్‌పై తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు. వసంత కృష్ణప్రసాద్ అవినీతిని బయటపెడుతున్నానని తనపై విరుచుకుపడుతున్నాడని చెప్పారు. ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ అవినీతి అంతా ముఖ్యమంత్రి ముందు ఆ పార్టీ కార్యకర్తలే బయట పెట్టారన్నారు. తాడేపల్లిలో ఆరోజు రెండు గంటలు ఏం జరిగిందో చెప్పే దమ్ము కృష్ణప్రసాద్ ఉందా అని ప్రశ్నించారు. ఒకేరోజు మూడు పార్టీలు మార్చిన బతుకులు ఎమ్మెల్యేవి అని పేర్కొన్నారు. సొంత బంధువుని బినామీ ఆస్తుల కోసం చంపిన చరిత్ర వీరికి ఉందని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి ప్రభంజనం ఉంటుందని, దీనిలో వసంత కృష్ణప్రసాద్ వంటివారు కొట్టుకుపోవడం ఖాయమని దేవినేని ఉమా స్పష్టం చేశారు.

దక్షిణ కోస్తా

చైతన్యరథం

https://www.telugudesam.org/

రాష్ట్రంలో అప్పులు పెరిగిపోయి, అభివృద్ధి కుంటుపడింది. జగన్ మోహన్‌రెడ్డి అరాచక పాలనతో జనం విసిగెత్తిపోయారు. ఏ వర్గం ప్రజలు సుఖంగా లేరు.

- పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, మాజీ ఎమ్మెల్యే



మార్పు అవశ్యం

సిద్ధంకండి

## ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలి

ప్రకాశం జిల్లా మార్కాపురం పట్టణంలోని 12వ వార్డులో టీడీపీ నేతలు మంగళవారం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలు పంచారు. ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలని కోరారు. టీడీపీ నాయకులు కందుల రామిరెడ్డి, వక్కలగడ్డ మల్లికార్జున్ పాల్గొన్నారు.

విజ్ఞప్తి

## అధికారులు స్పందించి రైతులను ఆదుకోవాలి: బొల్లినేని

కొండాపురం మండలంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రైతులు తీవ్రంగా నష్టపోయారని ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకట రామారావు తెలిపారు. తక్షణమే రైతులకు న్యాయం చేయాలని అధికారులను కోరారు. కొండాపురం మండలం సత్యవోలు, పార్లపల్లి, ఎర్రబాలెం గ్రామాలలో పర్యటించి నష్టపోయిన రైతులను రామారావు పరామర్శించారు.

డిమాండ్

## రైతులకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలి

రాష్ట్రంలో రైతులు సంక్షేమ పథకాలు అందక దగా పడ్డారని సూళ్లూరుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం విమర్శించారు. దొరవారిసత్రం మండలంలోని శ్రీధనమల్లిలో జరిగిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికిలో తిరుపతి పార్లమెంటు ప్రధాన కార్యదర్శి వేనాటి సతీష్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. తుపాను నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలని కోరారు.



LISTEN

కందుకూరులోని 25వ వార్డులో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ కందుకూరు ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు

# సొంతమనుషులకు పప్పు, బెల్లాలు, ప్రజలకు అప్పులా? ఇంటూరి

దుర్మార్గ పాలన

రోజూ అప్పు తేవడం. సొంత మనుషులకు, పార్టీ కార్యకర్తలకు పప్పు బెల్లాల్లా పంచి పెట్టడం తప్ప ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సాధించిన ఘనత ఏమీ లేదని కందుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు విమర్శించారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా కందుకూరు పట్టణంలోని 25వ వార్డు, గుర్రంవారిపాలెం ప్రాంతంలో ఆయన పార్టీ నేతలతో కలిసి పర్యటించారు. ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలు తెలుసుకోవడంతో పాటు, ప్రభుత్వ వైఫల్యాలపై కరపత్రాలు పంపిణీ చేశారు. వార్డులో జరిగిన రచ్చబండ కార్యక్రమంలో నాగేశ్వరరావు మాట్లాడుతూ కేవలం అప్పులు తెచ్చి బండి లాగిస్తున్న జగన్మోహన్ రెడ్డికి పరిపాలన చేతకాదన్న విషయాన్ని ప్రజలు ఇప్పటికే అర్థం చేసుకున్నారని అన్నారు. రాజధాని లేని రాష్ట్రం దేశంలో ఎక్కడా లేదని, ప్రజల బంగారు భవిష్యత్తుకు పునాది వేసే అమరావతిని నాశనం చేశాడని దుయ్యబట్టారు. తెలుగుదేశం పార్టీ మరోసారి అధికారంలోకి వచ్చి ఉంటే చంద్రబాబు నాయుడు అమరావతిని విశ్వనగరంగా తీర్చిదిద్ది ఉండేవారని, భవిష్యత్తులో కొన్ని తరాలపాటు రాష్ట్రానికి ఎలాంటి ఢోకా ఉండేది కాదని అన్నారు. అమరావతి పూర్తయితే టీడీపీకి మంచి పేరు వస్తుందన్న అక్కసుతోనే జగన్ కుట్రలకు తెర లేపాడని విమర్శించారు.

ఇదే మన ఖర్మ

### అగ్గి రాజేసి చలి కాచుకుంటున్నారు

మూడు రాజధానులు అంటూ మూడు ప్రాంతాల మధ్య అగ్గి రాజేసి చలి కాచుకుంటున్నాడని ఇంటూరి ఎద్దేవా చేశారు. అన్నారు. మాచర్లలో వైసిపి నేతల వీరంగాన్ని అందరూ చూశారని, జగన్ ఏలుబడిలో రాష్ట్రం ఎలా ఉందో తెలుస్తోందన్నారు.



LISTEN

కోవూరు నియోజకవర్గ ముఖ్య నాయకులతో భేటీ అయిన మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి.

## జగన్ మోహన్ రెడ్డి పాలనలో ఎవరూ సంతోషంగా లేరు

జగన్ పాలనలో ఎవరూ సంతోషంగా లేరని, రాష్ట్రంలో ప్రజలకు, మహిళలకు రక్షణ కరువైందని నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎవరికి మాట్లాడే స్వేచ్ఛ లేకుండా పోయిందని, అందుకు మాచర్లలో జరిగిన ఘటనే నిదర్శనమన్నారు. ప్రచారం చేసుకోవడం, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నించడం రాజకీయ నాయకుల హక్కు అని, ప్రతిపక్ష నేతలుగా అది తమ బాధ్యత అన్నారు. ప్రజల పక్షాన గొంతు విప్పితే దాడులు, ఇళ్లు ధ్వంసం చేస్తున్నారని, రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/

జగన్ ప్రభుత్వంలో సీఎం సహా మంత్రులు, ఎమ్మెల్యేలు దోచుకోవడం, దాచుకోవడం పనిగా పెట్టుకున్నారు. తిరిగి ప్రతిపక్ష నేతలపై అనవసర ఆరోపణలు చేస్తున్నారు.

- పయ్యావుల కేశవ్, ఎమ్మెల్యే



## సంక్షిప్తంగా

ఆగ్రహం

### కడపలో అభివృద్ధి పనుల మాటేంటి? శ్రీనివాసులురెడ్డి

సీఎం జగన్ కడప జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనుల శిలాఫలకాలు సమాధి రాళ్లుగా మారుతున్నాయని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు శ్రీనివాసులురెడ్డి అన్నారు. కడపలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రూ.18 వేల కోట్ల అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపిన సీఎం జగన్ ఒక్క ఇటుక వేసిన పాపాన పోలేదన్నారు. ఒక్క పనినైనా మొదలు పెట్టి పూర్తిచేయాలన్నారు.

దిశానిర్దేశం

### టీడీపీ పుట్టపర్తి ముఖ్య నాయకుల సమావేశం

సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గ టీడీపీ విస్తృత, ఆర్టీఎస్, క్లస్టర్, యూనిట్ ఇన్‌చార్జులు, మండల, పట్టణ నాయకులు, అనుబంధ విభాగాల సభ్యుల సమావేశం మంగళవారం జరిగింది. స్థానిక టీడీపీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పల్లె రఘునాథ్‌రెడ్డి హాజరుకాగా, టీడీపీ సత్యసాయి జిల్లా అధ్యక్షుడు పార్థసారథి, ప్రధాన కార్యదర్శి అంబికా లక్ష్మీనారాయణ, మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప పాల్గొన్నారు.

కీలకం

### కడప జిల్లాలో టీడీపీ ముఖ్య నేతల సమావేశం

కడప జిల్లాలోని మాచిరెడ్డిపల్లి, చింతకొమ్మదిన్నె మండలంలోని టీడీపీ ముఖ్య నాయకుల సమావేశం మంగళవారం జరిగింది. కార్పొరేషన్ పరిధిలోని 16, 17, 45, 49 డివిజన్ల ఇన్‌చార్జులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. టీడీపీ నాయకుడు పుత్తా నరసింహారెడ్డి పాల్గొని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ విజయానికి కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



LISTEN

'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'లో భాగంగా మంగళవారం తిరుపతిలోని 19వ డివిజన్‌లో పర్యటిస్తున్న టీడీపీ ఇన్‌చార్జి మన్నూరు సుగుణమ్మ, పార్లమెంట్ అధ్యక్షుడు నరసింహ యాదవ్ తదితరులు

సీరియస్

### చెరువులకు గండ్లు కొట్టడం శోచనీయం : బీటెక్ రవి

సీఎం జగన్ పరిపాలన ప్రజా వేదిక కూల్చివేతలతోనే ప్రారంభమైందని టీడీపీ పులివెందుల నియోజకవర్గ ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ బీటెక్ రవి అన్నారు. వేంపల్లె మండలం నాగూరు గ్రామ సమీపంలోని నాగూరు చెరువుకు గండి కొట్టిన స్థలాన్ని టీడీపీ నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ సీఎం సొంత నియోజకవర్గంలోని చెరువులకు గండ్లు కొట్టడం శోచనీయమన్నారు. నాగూరు, అలవలపాడు చెరువులకు గండ్లు కొట్టడం దుర్మార్గమైన చర్యగా పేర్కొన్నారు. పార్టీలకు అతీతంగా గ్రామస్థులు పోరాడాలని పిలుపునిచ్చారు.

# అర్ధరాత్రి ఇసుక అక్రమ రవాణా చాటలతో మహిళల నిరసన

*చెరువుకిందపల్లెలో అధికార పార్టీ నాయకుల దందా, ఒక్కటిగా అడ్డుకున్న మహిళలు*

కమలాపురం నియోజకవర్గంలోని వల్లూరు మండలం చెరువుకింద పల్లెలో ఇసుక అక్రమ రవాణాను స్థానిక మహిళలు సోమవారం రాత్రి అడ్డుకున్నారు. పుల్లారెడ్డిపేట, తప్పెట్ల మీదుగా వెళ్తున్న వాహనాలకు అడ్డుగా పరకలు, చాటలతో నిలబడి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా స్థానిక మహిళలు మాట్లాడుతూ ఓట్ల కోసం మా ప్రాంతంలో ఇసుక క్వారీ ఏర్పాటు చేస్తామని వాగ్దానం చేశారని, క్వారీ ఏర్పాటు చేశాక రాత్రింబవళ్లు ఇసుకను రవాణా చేస్తున్నారని మండిపడ్డారు. తప్పెట్ల గ్రామ పంచాయతీ సర్పంచ్ మాట్లాడుతూ ప్రజల కోసం ప్రభుత్వం కోట్లాది రూపాయల ఖర్చుతో వేసిన రోడ్లు ముఖ్యమంత్రి చిన్నాన్న తన సొంత ఆదాయం కోసం ఛిద్రం చేస్తున్నారని, తద్వారా ప్రజలకు తీవ్రమైన ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. తప్పెట్ల, చెరువుకింద పల్లె రోడ్డు మార్గంలో 10 టన్నుల సామర్థ్యంతో మాత్రమే వాహనాలు తిరగాలని నిబంధన ఉన్నప్పటికీ, క్వారీ యజమానులు నిబంధనలను తుంగలో తొక్కి 30 నుంచి 40 టన్నులు తరలిస్తున్నారని, ఫలితంగా రోడ్లు పాడైపోతున్నాయని ఆయన పేర్కొన్నారు.

మండిపాటు

### అక్రమ రవాణాను ఆపండి

క్వారీ నిలుపుదల చేయకపోతే భారీ ఎత్తున ఉద్యమం చేస్తామని స్థానిక మహిళలు హెచ్చరించారు. అర్ధరాత్రి అక్రమ రవాణాల వల్ల ఇబ్బందులు పడుతున్నామని, వెంటనే నిలుపుదల చేయాలని కోరారు.



LISTEN

'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో భాగంగా పీలేరు నియోజకవర్గం కలకడ మండలంలో టీడీపీ నేతలు పర్యటించారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

"జగన్ విధ్వంసకర పాలన కారణంగా రాష్ట్రానికి ఒక్క పరిశ్రమ రావట్లేదు. ఉన్నవి పక్క రాష్ట్రాలకు వెళ్లిపోతున్నాయి. వీటిపై రాష్ట్ర ప్రజలకు జగన్ ఏం సమాధానం చెబుతారు.
- నారా లోకేష్, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి





LISTEN

'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో భాగంగా మంగళవారం రాజమండ్రిలో ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవానీ ప్రసాద్

ప్రచారం

## టిడిపితోనే అభివృద్ధి సాధ్యం

టీడీపీతోనే అభివృద్ధి సాధ్యమని అనంతపురం మాజీ డిప్యూటీ మేయర్ సాకే గంపన్న పేర్కొన్నారు. అనంతపురం అర్బన్ పరిధిలోని ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం జరిగింది. గంపన్న, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ ఇంటింటికీ తిరిగి ప్రజా సమస్యలపై ఆరా తీశారు. 27వ డివిజన్‌లో టిడిపి హయాంలోనే అన్ని రకాలా అభివృద్ధి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్ర మంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు డిష్ నాగరాజు. యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



వినతి

## మాచర్ల దమనకాండపై చర్యలు తీసుకోండి

మాచర్ల నియోజకవర్గంలో జరిగిన దమనకాండపై చర్యలు తీసుకోవాలంటూ టిడిపి కృష్ణాజిల్లా అధ్యక్షులు కొనకళ్ల నారాయణ రావు, పొలిట్‌బ్యూరో సభ్యుడు కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కొనకళ్ల నారాయణరావు మాట్లాడుతూ టిడిపి మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డిపై తప్పుడు కేసు పెట్టేందుకు పోలీసులు ముందస్తు ప్రణాళికతో గుండ్లపాడు గ్రామంలో కార్డన్ సెర్చ్ నిర్వహించారన్నారు. ఇదంతా వైసిపి గూండాలు, పోలీసుల సహకారంతోనే జరుగుతున్నట్లు సంఘటన జరిగిన విధానాన్ని బట్టి తెలుస్తోందని, వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు.

సాగు కష్టం

# చేదెక్కుతున్న చెరుకు సాగు

ఏటేటా పెరిగిపోతున్న సాగు వ్యయం
పురోగతిలో లేని దిగుబడులు.. ఇబ్బందుల్లో రైతులు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరకు రైతులను ఆదుకోవడంలేదు. వర్షాభావం, తెగుళ్లు, తుఫాన్లు వంటి ప్రకృతి వైపరీత్యాలతో పాటు ఏళ్ల తరబడి ఒకే రకమైన వంగడాల సాగుకు పరిమితం కావడం వల్ల దిగుబడులు తగ్గిపోతున్నాయి. దీనివల్ల పంచదార రికవరీ శాతం పెరగక ఇటు రైతులకు, అటు షుగర్ ఫ్యాక్టరీలకు నష్టం వాటిల్లుతోంది. చెరకు సాగు వ్యయం పెరిగిపోవడం, కేంద్రం ప్రకటిస్తున్న మద్దతు ధరలు గిట్టుబాటు కాకపోవడంతో రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. వ్యవసాయాన్ని పండుగ చేసేందుకు స్వామినాథన్ కమిటీ సిఫారసులు అమలు చేస్తామని పదేపదే చెబుతున్న పాలకుల మాటలు నీటి మూటలు అవుతున్నాయి. మొత్తం మీద చెరకు సాగు రైతులకు తీపి బదులు చేదును మిగులుస్తున్నది. కేంద్ర ప్రభుత్వం ఏటా పదిశాతం పంచదార రికవరీపై చెరకు మద్దతు ధర ప్రకటిస్తోంది. రికవరీ దీనికన్నా పెరిగితే 0.1 శాతానికి అంతే మొత్తంలో మద్దతు ధరను ఆయా ఫ్యాక్టరీలు చెల్లించాలి. ఒకవేళ తగ్గితే ఇదే నిబంధన వర్తిస్తుంది. ఉదాహరణకు 10 శాతం రికవరీ ఆధారంగా చెరకు మద్దతు ధరను టన్నుకు రూ.3 వేలుగా ప్రభుత్వం ప్రకటించింది. ఫ్యాక్టరీలో పంచదార రికవరీ 10.1 శాతం వస్తే రైతులకు రూ.3,050 చొప్పున చెల్లించాలి. అదే 9.9 శాతం వస్తే రూ.2,950 మాత్రమే రైతుకు అందుతుంది. కానీ వివిధ కారణాల వల్ల జిల్లాలోని సహకార చక్కెర ఫ్యాక్టరీలు చాలా కాలం నుంచి పది శాతం కన్నా తక్కువ పంచదార రికవరీ సాధిస్తున్నాయి. దీనివల్ల అటు రైతులతోపాటు ఇటు ఫ్యాక్టరీ కూడా నష్టపోతున్నది. జిల్లాలో గతంలో నాలుగు చక్కెర ఫ్యాక్టరీలు వుండగా ప్రస్తుత సీజన్‌లో గోవాడ షుగర్ ఫ్యాక్టరీ మాత్రమే పనిచేస్తున్నది. మద్దతు ధర గిట్టుబాటు కాకపోవడంతో రైతులు క్రమేపీ చెరకు సాగు నుంచి వైదొలుగుతున్నారు. దీనివల్ల ఫ్యాక్టరీలో క్రషింగ్ తగ్గిపోతున్నది. ఐదారేళ్ల క్రితం ఈ ఫ్యాక్టరీ పరిధిలో 12వేల హెక్టార్లలో చెరకు సాగు ఉండేది.

పర్యటన

## రాజమండ్రిలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి

'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి..' కార్యక్రమం మంగళవారం రాజమండ్రి సిటీ నియోజకవర్గంలో జరిగింది. ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవానీ శ్రీనివాస్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్ తదితరులు స్థానిక 11వ డివిజన్‌లో పర్యటించారు. ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ అసమర్థ విధానాలను వివరించారు. రోడ్లపై వెళ్లేవారికి కరపత్రాలను పంచి రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని తెలియజేశారు. వచ్చే ఎన్నికలో టిడిపికి ఓటు వేసి గెలిపించి, వైసిపికి తగిన బుద్ధి చెప్పాలని కోరారు.

# అవినీతి పాలనను అంతమొందించాలి : ఎమ్మెల్సీ బీటెక్ రవి

'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో భాగంగా టిడిపి పులివెందుల నియోజకవర్గ ఇన్‌చార్జి మారెడ్డి రవీంద్రారెడ్డి, ఎమ్మెల్సీ జిటెక్ రవి ఆధ్వర్యంలో సింహాద్రిపురం మండలం బలపనూరు గ్రామంలో మంగళవారం టిడిపి నేతలు పర్యటించారు. సీఎం జగన్ పాలనలో ప్రజలు పడుతున్న ఇబ్బందులపై స్థానికుల నుంచి అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. స్థానికులు చెప్పిన సమస్యలను రాసుకున్నారు. సమస్యలపై టిడిపి నిర్దేశించిన టోల్ ఫ్రీ నెంబరు 9261292612కు మిస్‌డ్ కాల్ ఇవ్వాలని కోరారు. అవినీతి పాలన తొలగిపోవాలంటే టిడిపికి ఓటు వేసి గెలిపించాలని కోరారు.




LISTEN

'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో భాగంగా బలపనూరులో పర్యటిస్తున్న రవీంద్రరెడ్డి, జిటెక్ రవి

# సంపాదకీయం

పార్టీ పాటలు

https://www.telugudesam.org/

ఆ సంవత్సరం ఈ రోజు

1931



అవసరాల రామకృష్ణారావు జయంతి, ఆయన కథ, నవల రచయిత. తన కథలు ద్వారా 'స్త్రీ-విముక్తి' ఆవశ్యకతను చాటారు.




చైతన్యరథం

బుధవారం, 21 డిసెంబర్ 2022

1923 100 2023

పుట్టినరోజు

ఎన్ టి రామారావు



1983 ఎన్నికల సందర్భంగా చైతన్యరథంపై నుంచి ప్రచారం నిర్వహిస్తున్న తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టిఆర్

## పరిశ్రమలు రావడం కాదు, పోతున్నాయి

రాష్ట్రానికి కొల్లలుగా పరిశ్రమలు రప్పిస్తాం, సంపద సృష్టిస్తాం' ఇవి జగన్ అధికారంలోకి రాక ముందు చేసిన వాగ్దానాలు. అధికారంలోకి వచ్చాక పాపం వాటి సంగతి ఆలోచించే తీరిక లేక పూర్తిగా మర్చిపోయారు. పెట్టుబడులు పెట్టే పారిశ్రామికవేత్తలు అలా ఆలోచించరు. వారికి పనులు చకచగా జరిగిపోవాలి. పారిశ్రామికవేత్తలకు కల్పించవలసిన సదుపాయాల విషయంలో వైసిపి సర్కార్ పూర్తిగా నిర్లక్ష్యం వహించింది. పరిశ్రమలు పెట్టడానికి ముందుకు వచ్చే పారిశ్రామికవేత్తలను వేధించినట్టు ఆరోపణలు వచ్చాయి. అందుకని ఒక్కొక్కటిగా పరిశ్రమలు వేరే రాష్ట్రాలకు తరలిపోతున్నాయి. మొన్నటికి మొన్న అమర్ రాజా వంటి పెద్ద గ్రూపు కూడా తమ కొత్త యూనిట్‌ను తెలంగాణకు మార్చింది. జగన్ సర్కార్ నిర్లక్ష్య ధోరణి వల్ల ప్రస్తుతం మరొక ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ పెట్రోల్ యూనివర్సిటీ ఉత్తరప్రదేశ్‌కు తరలించాలని కేంద్రం ఆలోచనలు మొదలు పెట్టింది. ఇందుకు కారణాలు వేరే చెప్పనక్కరలేదు. రాష్ట్రానికి పెట్రోలియం యూనివర్సిటీని కేంద్రం ఎప్పుడో మంజూరు చేసింది. ఇందుకు 200 ఎకరాల్లో శాశ్వత క్యాంపస్ ఏర్పాటు చేయాలని కూడా నిర్ణయం తీసుకున్నది. అందులో 4.80 ఎకరాల విషయంలో సమస్య ఏర్పడింది. ఏదైనా పరిశ్రమను స్థాపించాలంటే భూసేకరణ, నిర్వాసితుల పరిహారం వంటి విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలి. కానీ నోటికొచ్చిన హామీలన్నీ ఇచ్చేసి అధికారంలోకి వచ్చిన వైసిపి హామీల అమలుకు అప్పులు వెతుక్కోడమే పెద్ద పనిగా మారింది.

## ఉచితాలతో ఆర్థిక వ్యవస్థకు చేటు


సంక్షేమ పథకాలు అమలు చేయాల్సిందే. పేద ప్రజల్ని ఆదుకోవాల్సిందే. ఇందులో సందేహాలకు తావులేదు. కానీ ఒక్కసారి ఛాన్స్ ఇవ్వండి అంటూ ఓటర్లను బతిమలాడుకొని  గద్దెనెక్కిన జగన్ ఎన్నికల్లో చేసిన హామీల కోసం కుప్పలు తెప్పలుగా అప్పులు చేస్తున్నారు. ఏ రోజుకారోజు ఓవర్ డ్రాఫ్ట్ లపై ఆధారపడి ప్రభుత్వాన్ని నడిపే దుస్థితికి ఆర్థిక వ్యవస్థను దిగజార్చారు. డబ్బులు ఊరికే రావన్న మాదిరిగా రాష్ట్రానికి ఉదారంగా అప్పులు ఇస్తున్న కేంద్రం వసూళ్ల విషయంలోనూ కఠినంగానే వ్యవహరిస్తోంది. రాష్ట్రానికి ఇవ్వవలసిన వాటాలలో ఆ అప్పులు, వడ్డీలు మినహాయించుకుంటూనే ఉంటుంది ఉచితాలతో ఆర్థిక వ్యవస్థ నాశనం అవుతుందన్న ఆర్థిక నిపుణుల హెచ్చరిక సైతం రాష్ట్ర ప్రభుత్వం ఖాతరు చేయడం లేదు.

## ఒకరిది నిర్మాణాత్మక ఆలోచన: మరొకరిది స్వార్థపూరిత నిర్లక్ష్యం




శ్రీనివాస ప్రసాద్

ఏదైనా నిర్మాణం చేయాలంటే అందుకు ఎంతో ప్రణాళిక కావాలి. దాని ప్రాధాన్యత గుర్తెరగాలి. సంకల్పం, చిత్తశుద్ధి ఉండాలి. ధ్వంసం చేయాలంటే ఇవేమీ అక్కర్లేదు. కడుపులో కక్ష, స్వార్థం వుంటే చాలు. ముఖ్యమంత్రి సొంత ప్రాంతమైన కడప జిల్లాలో నిర్మాణాన్ని పరిశీలిస్తే వారి చిత్తశుద్ధి ఏపాటిదో అవగతమవుతోంది. చంద్రబాబు హయాంలో ముస్లింల కోసం హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో హజ్ హౌస్‌ల నిర్మాణం చేశారు. బడ్జెట్‌లో వాటికోసం ప్రత్యేకంగా నిధులు కేటాయించి ప్రాధాన్యతా



ప్రాతిపదికన వాటి నిర్మాణం పూర్తయ్యేలా ప్రణాళిక రూపొందించారు. రాష్ట్ర విభజన అనంతరం కడప జిల్లా చెన్నూరు మండలంలో ప్రత్యేకంగా హజ్ హౌస్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. దాని కోసం 21 కోట్ల రూపాయలు నిధులు కేటాయించారు. పనులన్నీ చంద్రబాబు స్వయంగా పర్యవేక్షించడంతో నిర్ణీత సమయంలోనే అయిదంతస్తుల హజ్ భవనం నిర్మాణం పూర్తి చేసుకుంది. 2019వ సంవత్సరం మార్చ్ 7వ తేదీన అప్పటి మైనారిటీ శాఖా మంత్రి ఎన్ఎండి ఫరూక్ హజ్ హౌస్‌కు ప్రారంభోత్సవం చేశారు. అప్పటికి ఆ భవనంలో కొద్దిపాటి ప్యాచ్ వర్క్‌లు మిగిలి ఉన్నాయి. ఎన్నికలు పూర్తయ్యాక ప్రభుత్వం మారింది. వైసిపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఆ భవనానికి ఆలనా పాలనా కరవయింది. అసంపూర్తిగా వున్న పనులకు నిధులు విడుదల చేయకపోవడంతో ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయాయి. ప్రస్తుతం ఆ భవనం పరిసరాలన్నీ పిచ్చిమొక్కలు మొలచి ఆలనాపాలనా లేకపోవటంతో ఆ భవనం కళ తప్పింది. చంద్రబాబు హయాంలో ముస్లింల కోసం అమలు జరిపిన పథకాలలో చిత్తశుద్ధిని ఆ వర్గాలు గుర్తుచేసుకుంటున్నాయి. అయితే ముస్లిం వర్గాల సంక్షేమం కోసం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాల ప్రచారం పట్ల తెలుగుదేశం అంతగా ఆసక్తి కనబర్చలేదు. 2019 ఎన్నికలలో ఆ లోటు కన్పించింది.

WATCH

LISTEN

# ప్రజావాణి

చైతన్యరథం
https://www.telugudesam.org/



వైసిపి ప్రజాభిమానం కోల్పోయింది. హింసను నమ్ముకొని బెదిరింపులు, దుర్మార్గాలు, దాడులు, దౌర్జన్యాలు ద్వారా ప్రతిపక్ష పార్టీని భయపెట్టాలని చూస్తోంది. ప్రజాస్వామ్యంలో అది సాధ్యంకాని పని. - కాల్వ శ్రీనివాసులు, మాజీ మంత్రి

## ఏమన్నారంటే



### ఎవ్వరినీ వదిలిపెట్టేది లేదు: నక్కా ఆనందబాబు

ప్రభుత్వానికి కొమ్ముకాస్తూ టీడీపీ నేతలపై అన్యాయంగా అక్రమ కేసులు పెట్టిన ఏ ఒక్కరిని వదిలిపెట్టేది లేదని మాజీ మంత్రి నక్కా ఆనందబాబు అన్నారు. వైసిపి మూడున్నరేళ్ల కాలంలో చేసిన దౌర్జన్యాలు, దొపిడీలను టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఫోటో ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు. విలేకరులతో మాట్లాడుతూ మాచర్ల సంఘటనలో పోలీసులమీద ప్రశ్నల వర్షం కురిపించారు. పోలీసులు కేవలం అధికార పార్టీ తొత్తులగా వ్యవహరిస్తున్నారన్నారు. ఇప్పటికే టీడీపి వాళ్లను 200 మంది వరకు అరెస్టు చేసి నాన్‌బెయిలబుల్ కేసులు పెట్టి వైసిపి వాళ్ల మీద సేష్టన్ బెయిల్ వచ్చే కేసులు కట్టారని మండిపడ్డారు.



### జగన్ ప్రణాళికతోనే మాచర్ల దాడులు: బొండా ఉమ

తాడేపల్లి సిఎం ఆఫీసు నుంచే మాచర్లలోని టిడిపి వాళ్లపై దాడులకు రూపకల్పన చేసారని మాజీ ఎమ్మెల్యే బొండా ఉమ మండిపడ్డారు. మూడున్నరేళ్ల కాలంలో వైసిపి ప్రభుత్వం జరిగిస్తున్న అవినీతి, అక్రమాలను ఫొటో ఎగ్జిబిషన్‌లో ప్రదర్శించామన్నారు. ఏ ఫొటోకైన సరైనా సమాధానం చెప్పగలరా అని సూటీగా ప్రశ్నిందారు. మాచర్ల ఘటనలో పోలీసులు పూర్తిగా అధికార పక్షాన్న పనిచేసిందన్నారు. వైసిపికి చెందిన వ్యక్తి బహిరంగంగానే కత్తి పట్టుకుని ఉన్న వీడియో చూపిస్తూ ఏం సమాధానం చెబుతారని పోలీసులను ప్రశ్నించారు. ఎవ్వరినీ విడిచిపెట్టేది లేదని న్యాయస్థానాల్లో నిలబెడతామని హెచ్చరించారు.



### ఆంధ్రాలో పెత్తందారీ పాలన నడుస్తోంది: దేవినేని ఉమ

ఎపిలో పెత్తందారి పాలన నడుస్తోందని మాజీ మంత్రి దేవినేని ఉమా అన్నారు. 43 నెలలుగా జగన్ చేస్తున్న అరాచకాలు, అఘాయిత్యాలను ఫొటోల రూపంలో ఉంచామన్నారు. విలేకరులతో మాట్లాడుతూ పోలీస్ వ్యవస్థపై మండిపడ్డారు. చంద్రబాబు ఇంటిపై దాడి జరిగినప్పుడు నో పోలీస్, ఆడవారిపై అత్యాచారం జరిగినప్పుడు నో పోలీస్, మాచర్లలో నో పోలీస్, రాష్ట్ర పార్టీ కార్యాలయంపై దాడి జరిగినప్పుడు నో పోలీసంటూ తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. మాచర్ల దమనకాండ విషయంలో న్యాయస్థానాలకు వెళతామన్నారు. ప్రజలలో వ్యతిరేకత మొదలైందని, తిరుగుబాటు చేసే రోజులు త్వరలో రానున్నాయని హెచ్చరించారు.



### జగన్ బర్త్‌డేకి ప్రభుత్వ నిధులా? ఏఎస్ రామకృష్ణ

సీఎం జగన్ పుట్టినరోజు వేడుకలకు రాష్ట్ర క్రీడా, సాంస్కృతిక శాఖ సుమారు రూ.2.5 కోట్లు విడుదల చేసిందని మాజీ ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు చాలామంది ముఖ్యమంత్రులు అయ్యారనీ, ప్రభుత్వ సొమ్ముతో పుట్టినరోజు జరుపుకుంటున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్‌నే అని ఎద్దేవా చేశారు. విద్యార్థులను ఇందులో భాగం చేయడం దారుణమన్నారు. జగన్ ఏమైనా స్వాతంత్ర్య సమరయోధుడా? లేక సంస్కరణలు తీసుకొచ్చిన ధీరోదాత్తుడా? ఏ ముఖ్యమంత్రి చేయని మంచిపని చేసి, రాష్ట్రాన్ని ఆర్థికంగా ఆదుకున్నాడా అని రామకృష్ణ ప్రశ్నించారు.

## ఇదేం ఖర్మ



LISTEN

ప్రభుత్వానికి అత్యధిక ఆదాయం వచ్చే శాఖలో రిజిస్ట్రేషన్ శాఖ ఒకటి. కోట్ల రూపాయలు వస్తున్నా భీమవరంలోని సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు శిథిలావస్థలో ఉంది.




LISTEN

ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా, జీవన విధానాలపై సూచనలు అందిస్తున్న న్యూట్రిఫుల్ యాప్‌ను వాట్సప్‌లో డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

# తీరం మట్టి తుపాను
## అధికారుల స్పందన శూన్యం

### గాల్లో హామీలు



తీరంలో అక్రమార్కుల కన్ను మట్టిపై పడింది. ప్రభుత్వ, ప్రైవేటు భూములను ఇష్టానుసారంగా తవ్వి ఇతర ప్రాంతాలకు మట్టిని తరలిస్తున్నారని ఆయా ప్రాంతాల రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా మండలంలో కొత్తపాలెం గ్రామ పరిధి గొంది బీచ్‌కు వెళ్లే మార్గంలో ఓ 30 ఎకరాల వరకు అసైన్డ్ భూములు, మరో 20 ఎకరాల్లో ప్రైవేటు భూములు ఉన్నాయి. వాటిలో పలువురు రైతులు రొయ్యల చెరువులు సాగు చేస్తున్నారు. అక్రమార్కుల కన్ను వాటిపై పడింది. పొక్లెయిన్లతో ఆయా భూముల్లో మట్టిని తవ్వి ట్రాక్టర్లలో నింపి మొోళ్లగుంట, సమీప మండలాలకు తరలిస్తున్నారని పేర్కొన్నారు. ఇలా రోజుకు సుమారు 50ట్రాక్టర్లలో మట్టి తరలింపు సాగుతోందని చెబుతున్నారు. దీంతో ఆయా భూములు పెద్ద గుంతలుగా మారాయి. ఎవరైనా ప్రశ్నిస్తే 'మా ఇష్టం..ఏం చేస్తావని' బెదిరిస్తున్నారని వారు వాపోతున్నారు. మట్టి తరలించకుండా చర్యలు చేపట్టాలని తీర ప్రాంత రైతులు కోరుతున్నారు. ఈ విషయమై తహసీల్దారు శిరీష వద్ద ప్రస్తావించగా, గ్రామ రెవెన్యూ అధికారిని పంపి అక్రమ మట్టి తరలింపును అడ్డుకుంటామని తెలిపారు. కానీ ఇంతవరకు ఎటువంటి స్పందన లేదంటున్నారు.



చైతన్యరథం
https://www.telugudesam.org/

శీతాకాలంలో పండ్లను సమృద్ధిగా తీసుకోవాలి. అందులో నారింజ చాలా ప్రజాదరణ పొందిన పండ్లలో ఒకటి. ఇందులో విటమిన్ 'సి', యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి.



# 54 ఏళ్ల వయసులోనూ దూసుకెళ్తోంది

ఐరన్‌మాన్ వరల్డ్ ఛాంపియన్‌షిప్ రేసు. ఇది అత్యంత సంక్లిష్టమైన పోటీల్లో ఒకటి. 3.5 కిలోమీటర్లు ఈత తర్వాత 180 కి.మీలు సైకిల్ రేసు. అదయ్యాక 42 కి.మీలు పరుగు. ఇదంతా పూర్తవ్వడానికి చాలా సమయం పడుతుంది. ఈ రేసులో పాల్గొనేందుకు ప్రపంచవ్యాప్తంగా ఎందరో పోటీపడినా, కనీసం పాల్గొనే అర్హత కూడా సాధించలేక వెనుతిరిగే వాళ్లే ఎక్కువ. అర్హత సాధించినా, సైకిల్ రేసు పూర్తయ్యేలోపే చాలా మంది చేతులెత్తేస్తారు. ఇటీవలే ఈ రేసు అమెరికాలోని హవాయి ద్వీపంలో జరిగింది. ఇందులో పాల్గొన్న ఏకైక భారతీయ మహిళ మీనా. గైనకాలజిస్టుగా పనిచేస్తున్న ఆమె గంటముందే లక్ష్యాన్ని చేరుకున్నారు. ఓవైపు వేడిగాలులు, పాములా మెలికలు ఉన్న కొండచరియలు, ఆపై యాక్సిడెంట్, పైగా సముద్ర మట్టానికి 1800 మీటర్ల ఎత్తులో సాగే రేసు, అయినా వెనుదిరగకుండా అనుకున్న సమయానికంటే ముందుగా లక్ష్యాన్ని చేరుకున్నారు డాక్టర్ మీనా వంకావాలా. '22 హాఫ్ మారథానుల్లో పాల్గొన్న అనుభవం, రోజువారీ వ్యాయామం నాకిక్కడ ఎంతో ఉపకరించాయి. ఇప్పుడు నా మనవలకు చెప్పుకోవడానికి ఓపెద్ద విజయం ఉంది. అది చాలు.' అంటూ నవ్వేశారు డాక్టర్ మీనా.

### వాస్తవాలు

"సముద్రమట్టం నుంచి ఎత్తుగా ఉండటం వల్ల వేడిగాలులు, ఉక్కబోత. ఒక కొండమెలిక దగ్గర సైకిల్ తిరగబడి గాయపడ్డా. కాసేపటికి కోలుకున్నా. కానీ సీనియర్ డాక్టర్ వచ్చి చూసే వరకూ వీలుకాదని నిర్వాహకులు వారించారు. దాంతో గంటన్నర ఆగిపోవాల్సి వచ్చింది. ఇక నేను ఇంటికే అనుకున్నా. అయినా ప్రయత్నించా. ఆశ్చర్యంగా నాకిచ్చిన సమయం కంటే ముందే చేరుకుని విజేతనయ్యా."

– డాక్టర్ మీనా





### హెల్ప్ డెస్క్

## చెప్పుకోలేని సమస్యకు చక్కటి పరిష్కారం ఇదే

పైల్స్... ఈ సమస్య ఉందని చెప్పుకోడానికే చాలామందికి సిగ్గు పడుతుంటారు. మహిళలైతే మరీ ఇబ్బంది పడతారు. దురద, నొప్పి, మంట వేధిస్తున్నా చూపించుకోడానికి సిగ్గేసి డాక్టర్ దగ్గరకు కూడా వెళ్లరు. అలా అని నిర్లక్ష్యం చేస్తే ఇది సర్జరీ వరకూ తీసుకెళ్తుంది. అయితే ఈ సమస్యను కొన్ని చిట్కాలు పాటిస్తే దూరం పెట్టొచ్చు. ఆహారంలో ఉప్పు, పులుపు, కారం తగ్గించాలి. పీచు పదార్థాలు ఎక్కువగా తినాలి. రోజుకు నాలుగైదు లీటర్ల నీటిని తాగాలి. ఫ్రూట్స్, నట్స్, స్ప్రౌట్స్ తీసుకోవాలి. తతగినంత నిద్రపోవాలి. మానసిక ఒత్తిడి, ఆందోళన వల్ల కూడా పైల్స్ ఇబ్బంది పెడతాయి. స్మోకింగ్, డ్రింకింగ్ లాంటి అలవాట్లకు చెక్ పెట్టాలి. కాఫీ, టీ, కూల్ డ్రింక్స్ తగ్గించాలి.

## మహిళల్లో హ్యాపీ హార్మోన్స్‌ని పెంచే ఆహార పదార్థలు ఇవిగో

మహిళల ఆరోగ్యానికి హార్మోన్లు ముఖ్యమైనవి. ఈ హార్మోన్లే మహిళల్లో మానసిక పరిస్థితిని, శారీరక సామర్థ్యాన్ని నిర్దేశిస్తాయి. మహిళల్లో సెరోటోనిన్, ఎండార్ఫిన్స్, డోపమైన్, ఆక్సిటోసిన్ అనే నాలుగు హార్మోన్లు ఉంటాయి. ఇవి మహిళల్లో మానసిక అసమతుల్యతలను సరిచేసి సంతోషకరమైన మూడ్స్‌ని ఇస్తాయి. ఈ హార్మోన్స్ ఉన్న ఆహార పదార్థాలను తింటే ఆరోగ్యానికి ఎంతో మంచిది. ఉదయాన్నే నీటిని తాగడం వల్ల శరీరంలో ఉన్న టాక్సిన్‌లు బయటకు వెళ్లిపోతాయి. దీనివల్ల రోజంతా శరీరం హైడ్రేడ్‌గా ఉంటుంది. ఫోలేట్ లేదా విటమిన్ బి12 అధికంగా ఉండే ఆకుకూరలు, చిక్కుళ్ళు, తోటకూర, గుడ్లు మొదలైన ఆహారాలు మానసిక స్థితిని మెరుగుపరచడంలో సహాయపడతాయి. బాదం, వాల్‌నట్స్, చియా గింజలు, అవిసె

### హెల్దీ ఫుడ్స్

గింజలు వంటివి తీసుకోవడం వల్ల మహిళల్లో హార్మోన్స్ యాక్టివ్ అయి సంతోషకరమైన మూడ్స్ పెంచుతాయి. నిమ్మ, నారింజ, బెర్రీలు, ఉసిరి మొదలైన విటమిన్ సి ఉండే ఆహారాలు శరీరంలో పోషకాల సమతుల్యతను భర్తీ చేయడానికి సహాయపడతాయి. ఇవి మానసిక స్థాయిలను మెరుగుపరుస్తాయి.



### హెల్ప్ డెస్క్

## మానసికంగా ధృడంగా ఉంటేనే సంపూర్ణ ఆరోగ్యం

మహిళకు నిత్యం ఇంటి పని, వంట పనితో పాటు బయట ఆఫీసు పనితో బిజీబిజీ అవుతున్నారు. ఈ టెన్షన్స్‌తో వారి ఫిట్‌నెస్‌పై, ఆహారం విషయంలో అసలు కేర్ తీసుకోరు. మహిళలకు సంబంధించిన ఆరోగ్య సమస్యలు చాలా ఉంటాయి. రక్తహీనత, నీరసం, ఆలసట, తలనొప్పి, రోగనిరోధక శక్తి, తగ్గడం, సర్వైకల్ క్యాన్సర్, ప్రెగ్నెన్సీ సంబంధిత రుగ్మతలు, రొమ్ము క్యాన్సర్, ఆర్థరైటిస్, ఓవేరియన్ పాలీసిస్టోసిస్ వంటివి చాలా మంది మహిళలు బాధపడే కొన్ని తీవ్రమైన సమస్యలు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం, దాదాపు 40 శాతం మంది గర్భిణీ స్త్రీలు రక్తహీనతతో బాధపడుతున్నారు. గర్భాశయ క్యాన్సర్ కారణంగా.. 2018లో 3,11,000 మంది మహిళలు మరణిస్తున్నారని వెల్లడించింది. మహిళలు సంపూర్ణ ఆరోగ్యవంతులు కావాలంటే శారీరకం, మానసికంగా ధృఢంగా ఉండాలి.

చైతన్యరథం
https://www.telugudesam.org/

> భారత సరిహద్దులను పరిరక్షిస్తున్న జవాన్లను గౌరవించాలి. అగౌరవంగా మాట్లాడకూడదు. ప్రభుత్వ చర్యలపై రాజకీయ విమర్శ చేస్తే పర్వాలేదు. జవాన్లపై చేయకూడదు.
>
> -జై శంకర్, విదేశాంగ శాఖ మంత్రి





# ఖర్గే క్షమాపణ చెప్పాలి: 'కుక్క' వ్యాఖ్యపై రాజ్యసభలో దుమారం

అల్వార్ ర్యాలీలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే చేసిన 'కుక్క' వ్యాఖ్యపై మంగళవారం పార్లమెంటులో పెద్ద దుమారం రేగింది. క్షమాపణ చెప్పాలని పాలక బీజేపీ డిమాండ్ చేసింది. రాహుల్ గాంధీ 'భారత్ జోడో యాత్ర'లో భాగంగా నిర్వహించిన ర్యాలీలో చేసిన వ్యాఖ్యలపై రాజ్యసభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే క్షమాపణలు చెప్పాలని భారతీయ జనతా పార్టీ సభ్యులు డిమాండ్ చేయడంతో మంగళవారం పార్లమెంటు ప్రభుత్వ బెంచ్‌ల ద్వారా పెద్ద గందరగోళానికి దారితీసింది. సోమవారం సాయంత్రం రాజస్థాన్ లోని అల్వార్‌లో ర్యాలీని ఉద్దేశించి ఖర్గే మాట్లాడుతూ, కాంగ్రెస్‌ను 'దేశద్రోహి' (ద్రోహులు) అని ముద్రించినందుకు బీజేపీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. అధికార పార్టీలా కాకుండా అనేక మంది కాంగ్రెస్ నాయకులు దేశం కోసం ప్రాణాలు అర్పించారన్నారు. 'దేశానికి స్వాతంత్ర్యం తెచ్చామని, ఇందిరాగాంధీ, రాజీవ్ దేశ సమైక్యత కోసం ప్రాణాలు త్యాగం చేశారని చెప్పారు. 'మీరు చేసిన త్యాగం ఏమిటి? దేశం కోసం మీ ఇంట్లో కుక్క అయినా చనిపోయిందా? ఎవరైనా ప్రాణత్యాగం చేశారా? లేదని ఖర్గే అన్నారు. ప్రధాని మోదీని లక్ష్యంగా చేసుకునేందుకు మల్లికార్జున్ ఖర్గే చేసిన 'రావణ్' ప్రస్తావనపై బీజేపీ మండిపడింది. 'కుక్క' ప్రస్తావన బీజేపీని ఉలిక్కిపడేలా చేసింది. మంగళవారం రాజ్యసభలో సభాపక్ష నేత పీయూష్ గోయల్ ఖర్గే ఉపయోగించిన భాషను ఖండించారు.

రక్షణకు

## ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు కాల్చివేత

ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో మంగళవారం భద్రతా సిబ్బందితో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఓ మావోయిస్టు మృతి చెందినట్లు పోలీసు అధికారి తెలిపారు. మిర్తూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని పేరోవాడ-తినేనార్ గ్రామాల మధ్య అడవిలో ఉదయం 10 గంటలకు కాల్పులు జరిగినట్టు ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (బస్తర్. పరిధి) సుందర్‌రాజ్ పీటీఐకి చెప్పారు.



ఆరోగ్యం

## తృణధాన్యాలను ప్రోత్సహించండి: ప్రధాని మోదీ

తృణధాన్యాలు, క్రీడలతో మంచి ఆరోగ్యం ముడిపడి ఉందని, వాటిని ప్రోత్సహించడానికి ఎంపీలు కృషి చేయాలని మంగళవారం ఇక్కడ జరిగిన బీజేపీ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ప్రధాని నరేంద్ర మోదీ కోరారు. దేశంలో ఎక్కువ మంది చిన్న రైతులు పండించే మినుములను ప్రోత్సహించడమంటే దేశానికి సేవ చేయడమే అన్నారు.



అప్రమత్తం

## పొగమంచుతో ట్రాఫిక్ ఇక్కట్లు

మంగళవారం ఉదయం దట్టమైన పొగమంచు కారణంగా హర్యానా, పంజాబ్‌లోని చాలా ప్రాంతాల్లో ట్రాఫిక్ కదలికపై ప్రభావం చూపింది. పొగమంచు కారణంగా హర్యానాలోని కర్నాల్, అంబాలా, హిసార్, రోహతక్, భివానీ, పంచకుల, పంజాబ్‌లోని అమృత్‌సర్, లూథి యానా, పాటియాలా, హల్వారా రాకపోకలు తగ్గాయి. హెడ్‌లైట్ల వెలుగులో వాహనాలు నడుస్తున్నాయి.

వివాదం

## కర్ణాటక సరిహద్దుకు విపక్షాలు, వెనక్కి పంపించిన అధికారులు




దీర్ఘకాలంగా కొనసాగుతున్న కర్ణాటక-మహారాష్ట్ర సరిహద్దు వివాదం రాజకీయపార్టీల వైఖరి పుణ్యమా అని రెండు రాష్ట్రాల్లోని ప్రజల మధ్య వివాదానికి కారణమవుతోంది. మంగళవారం మహారాష్ట్ర నుంచి పెద్దసంఖ్యలో విపక్ష నేతలు కర్ణాటక సరిహద్దులోకి ప్రవేశించేందుకు ప్రయత్నించారు. కర్ణాటక అసెంబ్లీ సమావేశాలు బెలగావిలో జరుతున్నాయి. ముందు జాగ్రత్తగా అక్కడ 144వ సెక్షన్ అమలులో ఉంది. 1960 నాటి ఈ వివాదం ప్రస్తుతం న్యాయ స్థానం పరిధిలో ఉంది. ఈ నేపథ్యంలో అంతర్ రాష్ట్ర సరిహద్దు కోగ్నోలి టోల్‌ప్లాజా వద్ద నిరసన, ధర్నా చేసేందుకు కాంగ్రెస్, నేషనలిస్టు కాంగ్రెస్‌తో పాటు శివసేన ఉద్ధవ్ ఠాక్రే వర్గం దిగడంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది.

రికవరీ

## రాజకీయ ప్రకటనల ఖర్చు రాబట్టండి

ప్రభుత్వ ప్రకటనల ముసుగులో ఆమ్ ఆద్మీ పార్టీ రాజకీయ ప్రకటనలు చేసినందుకు రూ.97 కోట్లను రికవరీ చేయాలని ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించినట్లు అధికారిక వర్గాలు మంగళవారం తెలిపాయి. సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసిన ప్రభుత్వ ప్రకటనల్లో కంటెంట్ నియంత్రణ కమిటీ 2016 ఆదేశానుసారం ఢిల్లీ ప్రభుత్వ సమాచార, ప్రచార డైరెక్టరేట్ (డీఐపీ) రూ. 97.14 కోట్లు (రూ. 97,14,69,137) ఖర్చు చేశారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/



మాకు రెండు దేశాలతో భాగస్వామ్యం ఉంది. మా పరస్పర లక్ష్యాలు సాధించేందుకు ఈ సంబంధాలు అనివార్యం. భారత్-పాకిస్తాన్ మధ్య మాటల యుద్ధం జరగాలని కోరుకోవడం లేదు.
-నీడ్ ప్రైస్, అమెరికా విదేశాంగ మంత్రి



LISTEN

ఉగ్రవాదానికి ఊతమివ్వవద్దని పాక్‌కు అమెరికా ఎందుకో నేరుగా చెప్పలేకపోతోంది. భారత్ మాత్రం పొరుగుదేశాలతో మెరుగైన సంబంధాలనే కాకుండా శత్రుత్వం వహిస్తున్న పాక్‌కు ఎన్నో రీతులుగా మానవతా దృక్పథంతో సాయం అందిస్తూనే ఉంది.

# పాక్‌ను కుదిపేస్తున్న ఉగ్రభూతం

## భారత్‌తో నిర్మాణాత్మక చర్చలకు అమెరికా పిలుపు

భారత్ ఒకప్పుడు నిత్యం బాంబుపేలుళ్లు, ఎదురుకాల్పుల ఘటనలతో టెర్రరిస్టుల ఉన్మాదంతో ఏ విధంగా సతమతమయ్యేదో ఇప్పుడు అదే పరిస్థితి పాకిస్థాన్‌కు ఎదురవుతోంది. ఏ టెర్రరిస్టుల అండదండలతో భారత్ సమగ్రతను, సార్వభౌమ్యాధికారాన్ని ప్రశ్నిద్దామని చూసిన పాక్‌కు పక్కలో బల్లెం ఉంటే ఎంతముప్పో తెలిసొస్తోందని ఆ దేశ ప్రధానే స్వయంగా అంగీకరించారు. రెండుదేశాల మధ్య సంబంధాలు మెరుగుపడుతున్న దశలో సరిగ్గా భారత్‌లో ఎక్కడో ఒకచోట టెర్రరిస్టుల ఉన్మాద చర్యతో చెలిమి వికటించేది. నిజంగా అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో పాక్ పాలకులుంటే టెర్రరిస్టులకు మద్దతివ్వడం మానుకోవాలని భారత్ ఎన్నోసార్లు హితవుచెప్పింది. రెండు దేశాల మధ్య సైంధవ పాత్రతో పాక్ ఆర్థికవ్యవస్థను, సామాజిక వ్యవస్థను భగ్నం చేయడంలో టెర్రరిస్టు సంస్థల ఆధిపత్యం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో రెండు దేశాల మధ్య సఖ్యతను కోరుకుంటూ అమెరికా తరచుగా ప్రకటనలు చేస్తోంది. ఉక్రెయిన్ యుద్ధం కొనసాగుతున్న సందర్భంలో రష్యాకు భారత్ దగ్గరగా జరిగిన నేపథ్యంలో అమెరికా కలవరపడుతోంది. మరోపక్క చైనా వైఖరి కూడా అమెరికా కలవరాన్ని మరింత పెంచుతోంది. అందుకే అటు భారత్‌తో స్నేహాన్ని వదులుకోలేదు. ఇటు పాకిస్థాన్‌ను మందలించలేని పరిస్థితిలో ఉంది అమెరికా! అందుకే భారత్ భద్రతకు సాయపడే ఉద్దేశంతో పెంటగాన్ ఇతోధికంగా నిధుల హామీని గుప్పిస్తోంది. ఇందుకోసం లభించే ప్రతి అవకాశాన్ని వినియోగించుకోవం ద్వారా భారత్‌తో సంబంధాలను మరింత మెరుగు పరుచుకోవడం ద్వారా భారత్‌ను రష్యా నుంచి దూరం చేయడమే లక్ష్యంగా పనిచేస్తోంది. భారత్-పాక్‌ల మధ్య నిర్మాణాత్మకమైన చర్చలను కోరుకుంటున్నామని అమెరికా ప్రకటించింది. శాంతియుత పరిస్థితులు నెలకొల్పడమే లక్ష్యంగా భారత్ పనిచేస్తోంది.

పన్నాగం

### దేశాన్ని మోసం చేసేందుకు ట్రంప్ కుట్ర

అమెరికా క్యాపిటల్‌పై గత సంవత్సరం జరిగిన దాడిని గురించి దర్యాప్తు చేస్తున్న చట్టసభ సభ్యులు డొనాల్డ్ ట్రంప్ పలు నేరాలకు పాల్పడ్డారని ఆరోపించారు. తిరుగుబాటు సహా పలు నేరాలకు పాల్పడ్డారని దర్యాప్తు బృందం పేర్కొన్నది.



### మోటార్ సైకిల్ బాంబు పేలుడు: 13 మందికి గాయాలు

పాకిస్థాన్‌లోని బలూచిస్థాన్‌లో గల ఖుజ్దార్ జిల్లా మార్కెట్‌లో సోమవారం పేలుడు సంభవించి, కనీసం 13 మంది గాయపడ్డారు. మార్కెట్‌లో పార్క్ చేసిన మోటార్‌సైకిల్‌కు అమర్చిన పేలుడు పదార్థాలను రిమోట్ కంట్రోల్ ద్వారా దుండగులు యాక్టివేట్ చేశారు. బాధితులను ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పోలీసులు ఆ ప్రాంతానికి చేరుకుని చుట్టుముట్టారు. ఈ పేలుడుకు కారకులెవరో తెలియరాలేదు.

### భారత్‌లో పాఠశాల విద్యకు సింగపూర్ జీఎస్ఎఫ్ సాయం

సింగపూర్‌కు చెందిన భారతీయ సంతతికి చెందిన గ్లోబల్ స్కూల్స్ ఫౌండేషన్ (జిఎస్ఎఫ్) 2026 నాటికి భారతదేశంలోని పాఠశాల విద్యారంగంలో 550 మిలియన్ డాలర్లకు పైగా పెట్టుబడి పెట్టాలని యోచిస్తున్నట్లు మంగళవారం ప్రకటించింది. బెంగుళూరు, పూనే, అహ్మదాబాద్, నోయిడాలో ఇప్పటికే ఆఫీసులు కలిగి ఉన్న జీఎస్ఎఫ్‌లో ప్రవేశాలకు విదేశాల నుంచి వచ్చేవారికి, దేశంలోని ఇతరుల నుంచి డిమాండ్ భారీగా పెరిగింది.



బెలారస్‌పై ఆసక్తి లేదు. ఉమ్మడి చరిత్ర, ఆధ్యాత్మిక విలువలతో రష్యా బెలారస్‌లు ఉన్నాయి.
-పుతిన్, రష్యా అధ్యక్షుడు

క్రైవ్‌లోని మౌలిక సదుపాయాలపై రష్యా దళాలు డ్రోన్ల దాడులు కొనసాగుతున్న వేళ విదేశాంగ మంత్రులతో కలిసి బెలారస్‌లోని మిన్స్కకు రష్యా అధ్యక్షుడు పుతిన్ వెళ్లారు.

డేంజర్ బెల్స్

### పాక్‌లో ఆత్మాహుతి దాడిలో ముగ్గురు మృతి

పాకిస్థాన్‌లోని ఉత్తర వజీరిస్థాన్ జిల్లాలోని మిరాన్‌షాలో సోమవారం జరిగిన ఆత్మాహుతి దాడిలో ఒక సైనికుడి సహా ముగ్గురు వ్యక్తులు మరణించారని సైన్యం తెలిపింది. ఉత్తర వజీరిస్థాన్ గిరిజన జిల్లాలోని మిరాన్‌షా ప్రాంతంలోని థాల్ వంతెనపై బలగాల వాహనంపై బాంబు దాడి జరిగిందని సైనిక విభాగం మీడియా ఇంటర్ సర్వీసెస్ పబ్లిక్ రిలేషన్స్ తెలిపింది. నిందితులను పట్టుకునేందుకు బలగాలు ఆ ప్రాంతంలో గాలింపు చర్యలు చేపట్టాయి.

# చిత్రం

చైతన్యరథం
https://www.telugudesam.org/



మనిషికి పొగరు ఉండాలి కానీ ఎదుటివారికి హాని చేసేలా ఉండకూడదు. విశాల్‌కు నిజంగానే పొగరు ఉంది. నేను పోలీసు డిపార్ట్‌మెంట్‌ను గౌరవిస్తా. - మోహన్‌బాబు, సీనియర్ నటుడు



2

అవతార్-2 సినిమా వసూళ్ల సునామీ సృష్టిస్తోంది. మొదటి వారంతంలో దాదాపు రూ. 3,500 కోట్లు కొల్లగొట్టింది. రికార్డును సొంతం చేసుకుంది.



## సాహసాలు చేస్తున్న సొగసరి.. మెహరీన్

నేచురల్ స్టార్ నాని నటించిన కృష్ణ గాడి వీరప్రేమ గాథ సినిమాతో హీరోయిన్‌గా పరిచయం అయ్యింది అందాల భామ మెహరీన్ కౌర్. మొన్నమధ్య ఎంగేజ్ మెంట్ వరకు వెళ్లి పెళ్లి క్యాన్సిల్ చేసుకొని వార్తల్లో కూడా నిలిచింది. ఇక ఈ ముద్దుగుమ్మ సోషల్ మీడియాను ఓ రేంజ్ లో వాడేస్తుంది. నిత్యం కొత్త కొత్త విషయాలతో పాటు గ్లామరస్ ఫోటోలను షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. తాజాగా ఈ చిన్నది షేర్ చేసిన వీడియో వైరల్ గా మారింది. వేల అడుగుల ఎత్తు నుంచి స్కై డైవ్ చేసింది. వేల అడుగుల పైకి విమానంలో వెళ్లి అక్కడి నుంచి స్కై డైవ్ చేసింది. గాల్లో తేలుతూ ఎంజాయ్ చేసింది. తన లైఫ్ లో ఈ స్కై డైవింగ్‌ను మర్చిపోలేనని చెప్పుకొచ్చింది. అలాగే డైవ్ కు ముందు హార్ట్ బీట్ పెరిగిపోయిందని చెప్పింది.



## నువ్వు శ్రీదేవి.. నేను చిరంజీవి పాట విడుదల

"నువ్వు సీతవైతే.. నేను రాముడినంటా. నువ్వు రాధవైతే.. నేను కృష్ణుడినంటా" అంటూ తన ప్రేయసితో కలిసి ప్రేమ పాటలు పాడుకుంటున్నారు 'వాల్తేరు వీరయ్య'. మరి ఈ ప్రేమకథ తెరపై ఎలాంటి అనుభూతిని పంచివ్వనుందో తెలియాలంటే సంక్రాంతి వరకు వేచి చూడక తప్పదు. చిరంజీవి, శ్రుతిహాసన్ జంటగా నటించిన చిత్రమిది. బాబీ తెరకెక్కించారు. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మించింది. ఈ సినిమా సంక్రాంతి సందర్భంగా జనవరి 13న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే సోమవారం ఈ చిత్రం నుంచి "నువ్వు శ్రీదేవి.. నేను చిరంజీవి" అనే పాట విడుదల చేశారు.

# క్రీడలు

భారత్, బంగ్లాదేశ్ మధ్య 2వ టెస్ట్ మ్యాచ్ 22న జరగనుంది.



## ఫిఫా ఫైనల్‌లో ఓటమి గుడ్ బై చెప్పిన ఫ్రాన్స్ స్ట్రైకర్

ఫిఫా ప్రపంచకప్ ఫైనల్‌లో అర్జెంటీనా చేతిలో ఓటమి అనంతరం ఫ్రాన్స్ జట్టు స్ట్రైకర్ కరీం బెంజెమా అంతర్జాతీయ ఫుట్ బాల్ నుంచి రిటైర్ అవుతున్నట్లు ప్రకటించాడు. ఫైనల్ మ్యాచ్‌లో ఓడిన మరుసటి రోజే తన నిర్ణయాన్ని తెలిపాడు. గాయం కారణంగా ఈసారి బెంజెమా ప్రపంచకప్‌లో భాగం కాలేకపోయాడు. నేడు తన 35వ పుట్టినరోజు. ఈ సందర్భంగానే తన రిటైర్‌మెంట్ నిర్ణయాన్ని వెలిబుచ్చాడు. 'నేను చాలా పొరపాట్లు చేశాను. వాటినుంచి ఎంతో నేర్చుకున్నాను. అందుకే ఈరోజు ఈ స్థితిలో ఉన్నాను. ఇందుకు గర్వపడుతున్నాను.' అని బెటంబెమా అన్నాను. బెంజెమా ఫ్రాన్స్ తరపున 97 మ్యాచులు ఆడాడు.

## ఈ శకం అతడిదే..! ఫుట్‌బాల్‌కు కొత్త సూపర్‌స్టార్!



దాదాపు రెండు దశాబ్దాలుగా ఫుట్‌బాల్ ప్రపంచాన్ని ఉర్రూతలూగించిన దిగ్గజాలు మెస్సి, రొనాల్డో చివరి ప్రపంచకప్ ఆడేశారు! ఆటపై చెరగని ముద్ర వేసిన వీళ్లు.. అంతర్జాతీయ ప్రయాణానికి ముగింపు పలికే దిశగా సాగుతున్నారు. నెయ్‌మార్‌లో మునుపటి దూకుడు లోపించింది. ఇక ఆటలో.. కొత్త సూపర్‌స్టార్ ఎవరు? అద్భుతమైన నైపుణ్యాలతో మాయ చేసేది ఎవరు? అనే ప్రశ్నలకు జవాబుగా ఎంబాపె కనిపిస్తున్నాడు. నాలుగేళ్ల కిత్రం రష్యాలో సంచలన ప్రదర్శనతో అంతర్జాతీయ ఫుట్‌బాల్‌లో ఆగమనాన్ని ఘనంగా చాటిన అతను.. ఇప్పుడు ఖతార్‌లో అత్యధిక గోల్స్‌తో ప్రపంచ అగ్రశ్రేణి ఆటగాడిగా నిలబడ్డాడు. ఇది తన శకమే అని సగర్వంగా చాటాడు. చిన్న వయసులోనే ప్రపంచ అగ్రశ్రేణి ఫుట్‌బాల్ క్రీడాకారుడిగా ఎదిగిన కిలియన్ ఎంబాపె అప్పుడే పుట్టాడు. 23 ఏళ్లు.. అయిదు దేశవాళీ టైటిళ్లు.. 250కి పైగా కెరీర్ గోల్స్.. రెండు ప్రపంచకప్ ఫైనల్స్ (2018లో విజేత, 2022లో రన్నరప్).. ఇవీ ఎంబాపె ఘనతలు. మైదానంలో చిరుత వేగంతో.. బంతిపై గొప్ప నియంత్రణతో.. లక్ష్యం తప్పని గురితో.. జట్టు విజయాల్లో అతను కీలకంగా మారాడు. బ్రెజిల్, జర్మనీ లాంటి శక్తిమంతమైన ఫుట్‌బాల్ దేశాల సరసన ఇప్పుడు ఫ్రాన్స్ సగర్వంగా నిలిచిందంటే అందుకు అతడు కూడా ఓ ప్రధాన కారణం.

చైతన్యరథం

ప్రజావేదిక కూల్చివేతలతోనే జగన్ పాలన ప్రారభమైంది. మట్టిని అక్రమంగా తరలించేందుకు చెరువులకు గండ్లు కొట్టడం దుర్మార్గం. చెరువులకు గండ్లు పూడ్చకపోతే హైకోర్టుకు వెళ్తాం.

– బీటెక్ రవి, టిడిపి ఎమ్మెల్సీ






# అభ్యర్థుల వయోపరిమితి పెంచాలి

ప్రతి సంవత్సరం 6.700 పోస్టుల భర్తీ చేస్తామన్న ముఖ్యమంత్రి అధికారంలోకి వచ్చిన మూడున్నర సంవత్సరాల అనంతరం కంటితుడుపు చర్యగా 411 ఎస్సై . 6100 కానిస్టేబుల్ పోస్టులు ప్రకటించటం పట్ల రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షుడు శ్రీరామ్ చినబాబు అసంతృప్తి వ్యక్తం చేశారు. దీనివల్ల అభ్యర్థుల వయోపరిమితి కోల్పోతున్నారని. ప్రభుత్వం ప్రకటించిన వయోపరిమితి 35 ఏళ్లకు పెంచడంతో పాటు. కానిస్టేబుల్ ప్రిలిమ్స్ పరీక్ష గడువును కనీసం 52 రోజుల నుండి 90 రోజులకు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. ఎస్సై, కానిస్టేబుల్ అభ్యర్థులతో కలిసి మంగళగిరిలో డిజిపి కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి వినతి పత్రం అందజేశారు. నిరసన ర్యాలీగా వెళ్తున్న తెలుగుయువత నాయకుల్ని పోలీసులు అడ్డుకుని పరిమిత సంఖ్యలో డిజిపి కార్యాలయంలోకి అనుమతించారు.





## ప్రగతి రథచక్రాలకు జగన్ అవరోధం: వర్ల రామయ్య

వద్దు, వద్దంటున్నా వినకుండా ఆర్టీసీని ప్రభుత్వ పరం చేశారని ఆర్టీసీ మాజీ చైర్మన్ తెలుగుదేశం పార్టీ పోలింగ్ సభ్యులు వర్ల రామయ్య ఒక ప్రకటనలో అసంతృప్తి వ్యక్తం చేశారు. భవిష్యత్‌లో ఆర్టీసీలోని ఖాళీ స్థలాలన్ని వైసిపి పరమ వుతాయని. బాపట్లలో రెండు ఎకరాల భూమిని వైసిపి కి చెందిన వ్యక్తులకు అమ్మడమే తాజాగా ఉదాహరణ అని ఆయన పేర్కొన్నారు. ఎంత జరుగుతున్న చోద్యం చూస్తున్న ఆర్టీసీ ఛైర్మన్. ఎం.డీ. చోద్యం చూస్తున్నారని విమర్శించారు. ఆర్టీసీ స్థలాలు ఆర్టీసీ ఆర్థిక పరిపుష్టికి మాత్రమే ఉపయోగించుకోవాల్సింది పోయి. తక్కువ ధరలకు వైసిపికి చెందిన వారికి అమ్మేయడం ప్రభుత్వ దగుల్బాజితనానికి నిదర్శనమని అయినా ఏద్దేవా చేశారు. కార్పొరేషన్‌గా కొనసాగితే ఆర్టీసీ స్థలాలను కొట్టేసే అవకాశం ఈ ప్రభుత్వానికి ఉండేది కాదని. ప్రభుత్వ సంస్థల భూములను ఒక వైపు తనఖా పెట్టి అప్పు తెచ్చుకోవడమే గాక మరోక వైపు స్వప్రయోజనాల కోసం ఆర్టీసీ స్థలాలను అమ్మేయడం అమానుషం, అరాచకమని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ డిపో పరిధిలోని ఖాళీ స్థలాలను బీవోటీ ప్రాతిపదికన 33 సంవత్సరాల లీజుకిచ్చి ఆర్టీసీ ఆర్థిక స్థితిని పెంచుకోండని చెబితే. ఇలా అమ్మేయడం అన్యాయమని రామయ్య అభిప్రాయపడ్డారు.

### సంక్షిప్తం

**విజ్ఞప్తి**

అప్పుల ఊబిలో కూరుకుపోయిన ఆంధ్రప్రదేశ్‌ను కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలని టీడిపి ఎంపి కనకమేడల రవీంద్రకుమార్ కోరారు. పార్లమెంట్‌లో ఆర్థికశాఖ పద్దులపై చర్చలో మాట్లాడారు.

**పున:పరిశీలన**

ఏపి అడ్వకేట్స్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో జడ శ్రవణ్ మంగళవారం కేంద్రమంత్రి రిజుజు కలిశారు. ఏపి హైకోర్టు న్యాయమూర్తుల బదిలపై పున:పరిశీలన చేయాలని కోరారు.

**చెరువులకు గండ్లు**

టీడిపి బృందం పులివెందులలో చెరువులను పరిశీలించింది. కాంట్రాక్ట్ పనుల కోసం మట్టిని తరలించే కుట్రలో భాగంగానే నాగూరు, ఆలవలపాడు చెరువులకు గండ్లు కొట్టారని ఎంఎల్‌సి బీటెక్ రవి ఆరోపించారు.

### నిరాకరణ

మాచర్ల ఘటనలో గాయపడ్డ టీడిపి నాయకులను పరామర్శించేందుకు అనుమతి ఇవ్వాలని పల్నాడు జిల్లా ఎస్పీని మాజి ఎమ్మెల్యే జివి అంజనేయిలు విజ్ఞప్తి చేశారు. బాధితులను కలిసేందుకు పోలీసులు అనుమతి ఇవ్వలేదని ఆయన చేప్పారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయన్నారు. పోలీసుల వైఫల్య కారణంగానే పల్నాడులో వరుసగా దాడులు చేస్తున్నారని ఆరోపించారు.



LISTEN

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా మంగళవారం ప్రత్తిపాడు మండలం. టీ రాయువరం గ్రామంలో ధాన్యం రాశులను పరిశీలిస్తున్న పార్టీ నాయకులు

**డిమాండ్**

## ప్రజాధనం వృధా: మైనారిటి సెల్ ఆధ్యక్షుడు బాషా



కోట్లాది రూపాయల ప్రజాధనం ఏటిపాలు చేస్తున్నా అధికారులు పట్టించుకోవటంలేదని టిడిపి మైనార్టి సెల్ కడప జిల్లా అధ్యక్షుడు ఖాదర్ బాషా ఆరోపించారు. బాషా మీడియాతో మాట్లాడుతూ సిఎం రాకతో గుర్తొచ్చిన పాపాఘ్నిపై అఘమేఘాల మీద వేసిన అప్రోచ్ రోడ్డు 24గంటలు గడవక ముందే ఇలా నెర్రెలు భారీ పోవడం చూస్తుంటే దాని నాణ్యత ఎంత ఉందో అవగతమవుతున్నదని విమర్శించారు.

**ఆరోపణ**

## ప్రజా సంక్షేమం మరచిన సిఎం: బడేటి చంటి

మూడున్నరేళ్ళగా ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి నిలిచిపోతారని ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ బడేటి చంటి ఎద్దేవా చేశారు. టిడిపి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా ఏలూరు 9వ డివిజన్ ప్రేమాలయం ఎదురు రోడ్డు నుంచి ప్రారంభించారు. ఈ సందర్భంగా బడేటి చంటి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు.